www.aakshitha.com
People's voice
# అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
## తెలంగాణ దిక్సూచి
బుధవారం | 11 | ఫిబ్రవరి | 2026 | పేజీలు: 08

# చీమకు కూడా హాని చేయని వ్యక్తిత్వం

**మహదేవప్ప ఆత్మహత్యపై బీజేపీ నేతల వ్యాఖ్యలు సబబు కాదు**

**మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి**



**మక్తల్, అక్షిత ప్రతినిధి:** మక్తల్ లో బీజేపీ 6వ వార్డు అభ్యర్థి మహదేవప్ప ఆత్మహత్య అత్యంత బాధాకరమని పశుసంవర్ధక, మత్స్య, మరియు క్రీడల శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి అన్నారు. అదేవిధంగా మహదేవప్ప కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నానని మహదేవప్ప ..మిగతా 2లో





# కబంధ హస్తాల్లో చింతలకుంట

**దర్జాగా కబ్జా**

**రోడ్డు నిర్మిస్తున్నా అడ్డుకోవట్లే**

**ఎఫ్ టిఎల్‌లో మాయం దర్జాగా నిర్మాణ రోడ్డు పనులు**

**జాడలేని రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు**

**హైడ్రా వచ్చిన ఆగని నిర్మాణాలు !**

**అక్రమార్కులకు చెక్ పెట్టేది ఎవరు..?**

**దుండిగల్ గండి మైసమ్మ మండల పరిధిలో కబ్జాలతో కుంచించుకుపోతున్న చెరువు కుంటలు**

**వార్త కథనాలు వచ్చిన చర్యలకు వెనుకడుగు ప్రొడక్షన్ పేరుతో రెవెన్యూ అధికారులు కాలయాపన**

**మేడ్చల్, అక్షిత బ్యూరో:** కాదేది కబ్జాకు అనర్హం. చెరువులు, కుంటలు అన్నీ కబ్జా దారుల హస్తాల్లోకి వెళ్తున్నాయ్. దుండిగల్ గండి మైసమ్మ ..మిగతా 2లో





# పోలింగ్‌కు రెడీ

**పుర పోరుకు సర్వం సిద్ధం**

**ఎన్నికల సజావుకు సహకరించాలి**

**ఉదయం 7.00 నుండి సాయంత్రం 5.00 గంటల వరకు ఎన్నికలు**

**ఏదేని గుర్తింపు కార్డుతో పోలింగ్ బూతుకు రావాలి**


**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**



**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి :** జిల్లాలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశామని,ఓటర్లు తమ ఓటు హక్కును తప్పక వినియోగించు కోవాలని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికలు ..మిగతా 2లో

# విధుల్లో అలసత్వం వద్దు

**జిల్లా ఎన్నికల అధికారి, ఎన్నికల సాధారణ పరిశీలకులు మయాంక్ మిట్టల్, కలెక్టర్ సి.నారాయణరెడ్డి**



**రంగారెడ్డి, అక్షిత ప్రతినిధి :** రంగారెడ్డి జిల్లా బుధవారం జరిగే మున్సిపల్ ఎన్నికల్లో విధులు నిర్వహించే ప్రతి అధికారి జాగ్రత్తగా వ్యవహరించాలని, చిన్న పొరపాట్లు జరగకుండా విధులు నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, ఎన్నికల సాధారణ పరిశీలకులు మయంక్ మిట్టల్, కలెక్టర్ సి.నారాయణ రెడ్డి తెలిపారు. మంగళవారం మున్సిపల్ ఎన్నికల ఏర్పాట్లను ఎన్నికల సాధారణ పరిశీలకులు మయంక్ మిట్టల్, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సి.నారాయణ రెడ్డితో కలిసి ఇబ్రహీంపట్నం మున్సిపాలిటికి సంబంధించి ..మిగతా 2లో

## చీమకు కూడా హాని చేయని వ్యక్తిత్వం

**మొదటి పేజీ తరువాయి...**

మరణంపై బీజేపీ నేతల మాటలు అత్యంత అమానవీయంగా ఉన్నాయన్నారు.మహదేవప్ప ఆత్మహత్యను రాజకీయాల కోసం వాడుకోవాలని చూడటం అత్యంత అనైతికమని ఘర్షణ,ఫ్యాక్షన్ రాజకీయాలకు నేను వ్యతిరేకమని ఆయన అన్నారు. అంతేకాకుండా నేను చీమకు కూడా హాని చేయని వ్యక్తిత్వం నాది ఆరోగ్యకరమైన రాజకీయాలను కోరుకునే వాడినని ఆయన అన్నారు.అందుకనే నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదం చేత నేను సర్పంచ్‌గా,జడ్పీటీసీగా,ఎమ్మెల్యేగా అంచెలంచెలుగా ఎదిగానని ఆయన అన్నారు.నా రాజకీయ జీవితంలో ఏ ఒక్కరికి కూడా హాని తలపెట్టలేదని, మున్సిపల్ ఎన్నికల్లో లబ్ధి పొందడం కోసం నేతలు మరణాన్ని రాజకీయం చేయడం నాకు చాలా బాధ కలిగిస్తుందని ఆయన అన్నారు. మరణించిన మహాదేవప్ప కుటుంబానికి అండగా నిలబడాల్సిన నేతలు ఎన్నికల్లో లబ్ధి పొందడం కోసం తప్పుడు ప్రచారం చేయడాన్ని ఖండిస్తున్నానని, మహదేవప్ప ఆత్మహత్యపై ప్రభుత్వం నిష్పక్షపాతంగా విచారణ చేపిస్తామని తెలియజేశారు. ఎన్.రామచంద్రరావు,కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి,బండి సంజయ్,ఎంపీలు డీకే అరుణ,కే.లక్ష్మణ్ ల వ్యాఖ్యలు బాధ్యత మరిచి మాట్లాడుతున్నట్లు ఉన్నాయని ఆయన అన్నారు.ఎన్నికల్లో లబ్ధి పొందడం కోసం కార్యకర్తల ఆత్మహత్యలపై రాజకీయాలు చేయడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదన్నారు. మహదేవప్ప ఆత్మహత్యకు నాకు ఎలాంటి సంబంధం లేదు.మహదేవప్ప ఆత్మహత్యకు నాకు సంబంధం ఉన్నట్లు నిరూపిస్తే నేను దేనికైనా సిద్ధమని ఆయన అన్నారు.ప్రజలను తప్పుదోవ పట్టించేలా నేతలు మాట్లాడం సరికాదన్నారు.

## పోలింగ్‌కు రెడీ

**మొదటి పేజీ తరువాయి...**

సజావుగా,నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించుటకు అన్ని ఏర్పాటు పూర్తి చేశామని, జిల్లాలో సూర్యాపేట,కోదాడ, హుజూర్ నగర్,నేరేడుచర్ల, తిరుమలగిరి మున్సిపాలిటీలో ఉదయం 7.00 గంటల నుండి పోలింగ్ ప్రారంభమై సాయంత్రం 5.00 గంటలకు ముగుస్తుందని తెలిపారు.ఈ నెల 11న (నేడు) ఎన్నికల జరుగనున్న సందర్భంగా పోలింగ్ బూతుల వద్ద ఏలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ఓటర్లు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకు నేందుకు పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చే సమయంలో గుర్తింపు కార్డులలో ఏదైనా ఒకటి అనగా ఓటర్ కార్డు, ఆధార్ కార్డు,ఉపాధి హామీ జాబ్ కార్డు,ఫోటో కూడిన పోస్టు ఆఫీసు కార్డు,డ్రైవింగ్ లైసెన్స్,పాన్ కార్డు, లేబర్ గుర్తింపు కార్డు,ఇండియన్ పాస్ పోర్టుతో జారీ చేయబడిన ఉద్యోగ గుర్తింపు కార్డులు, దివ్యాంగుల గుర్తింపు కార్డు అలాగే అధికారిక గుర్తింపు కార్డులు తదితర వాటిలో ఏదైనా ఒక దానిని చూపించి ఓటు వేయవచ్చని కలెక్టర్ సూచించారు. ఓటర్లు ఓటు హక్కును నూరు శాతం వినియోగించుకుని ప్రజాస్వామ్య పరిరక్షణకు తోడ్పాటును అందించాలన్నారు. జిల్లాలోని 5 మున్సిపాలిటీలలో 141 వార్డులలో ప్రశాంతంగా మున్సిపల్ ఎన్నికల నిర్వహణ కోసం అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశామని అన్నారు.పోలింగ్ కట్టుదిట్టంగా నిర్వహించేందుకు 446 పోలింగ్ అధికారులు,446 ఏపీఓ,1340 ఓపిఓలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఎన్నికల సజావు నిర్వహణకు 51 మంది జోనల్ అధికారులు,46 మంది రూట్ అధికారులు నియమించామన్నారు.స్వేచ్ఛ, న్యాయబద్ధ ఎన్నికల నిర్వహణకు 10 ఎస్ఎస్టీ,15 ఎఫ్ఎస్టీ,7 వీవీటి, ఏటి 7 బృందాలు ఏర్పాటు చేశామన్నారు.పోటీదారుల వ్యయ నియంత్రణకు 5 గురు ఏఇఓలు, వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు చేశామన్నారు.55 మంది మైక్రో అబ్జర్వార్లను నియమించినట్లు కలెక్టర్ అన్నారు.ఎన్నికల సామాగ్రి పోలింగ్ కేంద్రాలకు,తిరిగి పోలింగ్ కేంద్రాల నుండి స్ట్రాంగ్ రూమ్ కు తరలింపుకు 46 బస్సులను సిద్ధం చేసినట్లు, పోలీస్ ఎస్కార్టుతో బందోబస్తుకు కార్యాచరణ చేసినట్లు తెలిపారు.ఎన్నికలు ప్రశాంతంగా,స్వేచ్ఛ, న్యాయబద్దంగా జరిగేలా అన్ని వర్గాల వారు సహకరించాలని కలెక్టర్ కోరారు.అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీలు జనరల్ అబ్జర్వర్ పాండదాస్ తో కలిసి ఎస్వీ ఇంజనీరింగ్ కాలేజీలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని,కౌంటింగ్ సెంటర్‌ను పరిశీలించారు.వీరి వెంట ఆర్డిఓ వేణుమాధవ్, మున్సిపల్ కమిషనర్ హనుమంత్ రెడ్డి,ఇతర జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# కబంధ హస్తాల్లో చింతలకుంట

**మొదటి పేజీ తరువాయి...**

మండల పరిధిలో కబంధ హస్తాలలో చెరువు కుంటలు ఎఫ్ టి ఎల్ లో దర్జాగా నిర్మాణాలు.. బహదూర్ పల్లి పీదారాశి కుంట ఎఫ్ టీ ఎల్ లో సిమెంటు ఫ్రీ కాస్ట్ వాల్ కంపౌండ్ వాల్ నిర్మాణం నేటికీ ప్రొడక్షన్ పేరుతో కాలయాపన రెవెన్యూ అధికారులు. మల్లంపేట్ కత్వ చెరువు ఎఫ్ టిఎల్ లో భారీ షెడ్డు నిర్మాణం.. బొబ్బాఖాన్ చెరువు ఎఫ్ టిఎల్ లో దర్జాగా షెడ్డునిర్మాణం నేటికీ చర్యలుశూన్యం...చింతలకుంట చెరువు ఎఫ్ టీఎల్ లో రోడ్డు నిర్మాణం, బఫర్ జోన్ లో బెస్మేట్ నిర్మిస్తుండడం ఆందోళన కలిగించే విషయం. స్థానిక అధికారుల అండతోనే చింతలకుంట చెరువులో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి, అధికారులకు ఫిర్యాదులు అందినా జాయింట్ సర్వే పేరుతో ఇరిగేషన్,రెవెన్యూ,జిహెచ్ఎంసి అధికారులు కాలయాపన చేస్తుండడం పలు





అనుమానాలకు తావిస్తుంది. కబ్జాలకు అడ్డుకట్ట వేయాల్సిన అధికారులు కబ్జాదారులకు అండగా నిలిచేందుకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్న విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి.

**యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు**

చింతలకుంట చెరువు ఎఫ్ టి ఎల్,బఫర్ జోన్ లలో 2023 లో అధికార పార్టీ నాయకుడు,అతని అనుచరులు రెండు ఎకరాలకు పైగా ఆక్రమించి ఫ్రీ కాస్ట్ వాల్ నిర్మించడంతో అప్పట్లో పెద్ద ఎత్తున విమర్శలు వినిపించాయి. పలు వార్తాకథనాలు, ఫిర్యాదులు అందడంతో తేరుకున్న రెవెన్యూ,ఇరిగేషన్ అధికారులు ఫ్రీ కాస్ట్ వాల్ ను తొలగించి అక్రమ నిర్మాణాలను అడ్డుకున్నారు. హైడ్రా రాకతో గత కొన్ని సంవత్సరాలుగా అక్రమ నిర్మాణాలకు అడ్డు కట్టపడింది. ఇటీవల అధికారనపార్టీ నాయకుడు నిబంధనలకు విరుద్ధంగా ఎఫ్ టి ఎల్ లో రోడ్డు,బఫర్ జోన్ లో యథేచ్చగా బెస్మేట్ నిర్మాణాలు కొనసాగిస్తున్న అధికారులు పట్టించుకోవడంలేదు.

**జాయింట్ సర్వే పేరుతో కాలయాపన**

చింతలకుంట చెరువు అక్రమ నిర్మాణాలపై ఇరిగేషన్ డీఈ జైపాల్ ను వివరణ కోరగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నట్లు మా దృష్టికి వచ్చిందన్నారు. ఫీల్డ్ విజిట్ కోసం ఏఈ ని పంపంచామని జాయింట్ సర్వే నిర్వహించి అక్రమ నిర్మాణాలు తొలగిస్తామన్నారు.ఎఫ్ టీ ఎల్ లో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నట్లు కో ఆర్డినెట్స్ లో స్పష్టంగా ఉన్నా జాయింట్ సర్వే పేరుతో కాలయాపన చేస్తుండడంతో విమర్శలు వినిపిస్తున్నాయి. హైడ్రా అధికారులు కబ్జాలకు అడ్డుకట్ట వేయాలంటూ స్థానిక ప్రజలు నుండి డిమాండ్ చేస్తున్నారు. అధికారులు దృష్టి సారించి కబ్జాలకు కళ్ళెం వేయాల్సిన అవసరం ఉంది.

# విధుల్లో అలసత్వం వద్దు

**మొదటి పేజీ తరువాయి...**

శ్రీఇందు ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని సందర్శించి పోలింగ్ అధికారులకు ఇచ్చిన ఎలక్షన్ మెటీరియల్ పంపిణిని పరిశీలించారు.ఈ సందర్భంగా సాధారణ పరిశీలకులు మయంక్ మిట్టల్ మాట్లాడుతూ పోలింగ్ విధులు నిర్వహించే ప్రతి ఒక్కరూ చెక్ లిస్ట్ ప్రకారం ఎన్నికల సామగ్రిని సరిచూసుకున్న తరువాతనే డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుండి బయలుదేరి వెళ్లాలని సూచించారు. ఎన్నికల కమిషన్ నిబంధనలను అనుసరిస్తూ విధులు బాధ్యతగా నిర్వహించాలని అన్నారు. 7.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు పోలింగ్ కొనసాగుతుందన్నారు. గడువు లోపు పోలింగ్ కేంద్రం లోనికి చేరుకున్న ఓటర్లకు సాయంత్రం 5.00 గంటలు దాటిన తరువాత కూడా ఓటు వేసేందుకు అవకాశం కల్పించామన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి మాట్లాడుతూ ప్రతి పోలింగ్ కేంద్రంలో కావాల్సిన సామాగ్రిని పోలింగ్ కేంద్రం వారిగా వేరు చేసి సిద్ధంగా ఉంచాలన్నారు. పోలింగ్ మెటీరియల్ పంపిణీ ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి లోటు పాట్లు, గందరగోళానికి తావులేకుండా సిబ్బందికి పోలింగ్ సామాగ్రిని పక్కాగా అందించాలని, చెక్ లిస్టు ఆధారంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రి అందినదా, లేదా అన్నది జాగ్రత్తగా పరిశీలించుకోవాలని సూచించారు. సిబ్బందిని తరలించేందుకు సిద్ధంగా ఉంచిన వాహనాలను పరిశీలించి, సకాలంలో నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది చేరుకునేలా పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికల సంఘం



మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ, ప్రశాంత వాతావరణంలో సాఫీగా ఎన్నికలు జరిగేలా అంకితభావంతో కృషి చేయాలని ఎన్నికల సిబ్బందికి మార్గనిర్దేశం చేశారు. ఎక్కడ కూడా రీపోలింగ్ కు ఆస్కారం లేకుండా పక్కాగా పోలింగ్ ప్రక్రియను నిర్వహించాలని, ఓటింగ్ సందర్భంగా గోప్యతను కాపాడేలా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్నికల సామాగ్రిని, బ్యాలెట్ పేపర్లను, పోలింగ్ బాక్సులను పరిశీలించారు. బ్యాలెట్ పత్రాలు జాగ్రత్తగా చెక్ చేసి ప్యాక్ చేయాలని తెలిపారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుండి పోలింగ్ కేంద్రం చేరుకొని ఓటింగ్ నిర్వహణ ఏర్పాట్లను మరోసారి నిర్ధారణ చేసుకోవాలన్నారు. చెక్ లిస్ట్ ప్రకారం పోలింగ్ మెటిరియల్ క్షుణ్ణంగా పరిశీలించి, అన్ని సరిగా ఉన్నాయని నిర్ధారణ చేసుకొని డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుండి బయలు దేరాలని సూచించారు. ఏమైనా లోపాలు కనిపిస్తే వెంటనే తెలియజేయాలని, పోలింగ్ సిబ్బంది నిర్వహించే వారి విధులను క్షుణ్ణంగా వివరించారు. ఓటింగ్ ప్రక్రియ పూర్తయిన అనంతరం కట్టుదిట్టమైన భద్రత నడుమ బ్యాలెట్ బాక్సులను స్ట్రాంగ్ రూమ్ లకు తరలించాలని అన్నారు. శేరిగూడలో మండల్ పరిషత్, జిల్లా పరిషత్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను, స్ట్రాంగ్ రూమును పరిశీలించారు. మహేశ్వరం డిసిపి మాట్లాడుతూ ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని, ఎలాంటి సంఘటనలు జరగకుండా భద్రత కల్పించడం జరుగుతుందని, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చూస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఆర్డీవో అనంత్ రెడ్డి, ఇబ్రహీంపట్నం మున్సిపల్ కమిషనర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పుర పోరుకు పకడ్బందీ భద్రతా ఏర్పాట్లు

**నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు**

**శాంతియుత ఎన్నికల నిర్వహణకు ప్రజలందరూ సహకరించాలి**

**జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్**



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** జిల్లాలో జరుగనున్న మున్సిపాలిటీ ఎన్నికలు ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా నిర్వహించేందుకు జిల్లా పోలీసు యంత్రాంగం పకడ్బందీ భద్రతా ఏర్పాట్లు పూర్తి చేసిందని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ మంగళవారం మిర్యాలగూడలో తెలిపారు.

జిల్లాలోని నల్లగొండ కార్పొరేషన్, 6 మున్సిపాలిటీలలో జరిగే ఎన్నికల నిర్వహణ కోసం ప్రత్యక్ష పర్యవేక్షణలో ఒక అడిషనల్ ఎస్పీ, ఆరుగురు డీఎస్పీలు, 29 మంది సీఐలు, 84 మంది ఎస్ఐలు, ఇతర పోలీస్ సిబ్బందితో కలిపి మొత్తం 1097 మంది, 5 ప్లాటున్ల టిజిఎస్పీ పోలీస్ సిబ్బందిని నియమించి పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు వెల్లడించారు. ఈ నెల 11న ఒక కార్పొరేషన్ తో పాటు 6 మున్సిపాలిటీలలో 164 వార్డులో 473 పోలింగ్ స్టేషన్లలలో జరగనున్న ఎన్నికల్లో 66 సమస్యాత్మక పోలింగ్ స్టేషనులను గుర్తించి, ఆయా పోలింగ్ స్టేషన్ పరిధిలో అదనపు బలగాలు, 7 స్ట్రైకింగ్ ఫోర్స్,14 స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్, 47 రూట్ మొబైల్ పార్టీలు, 8 ఎస్ఎస్టి టీంలు ఏర్పాటు చేసి నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తున్నామని తెలిపారు. ఎక్కడైనా చిన్నపాటి సమస్య తలెత్తినా అక్కడికక్కడే పరిష్కరించే విధంగా ముందస్తు చర్యలు తీసుకున్నామన్నారు.

ఎన్నికల సమయంలో చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే అవకాశం ఉన్న పాత నేరస్తులు, రౌడీ షీటర్ల కదలికలను కట్టడి చేసేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించామని ఎస్పీ తెలిపారు. గత ఎన్నికల్లో గొడవలు, కేసుల్లో ఉన్న నేర చరిత్ర కలిగిన వ్యక్తులు, రౌడీ షీటర్లను గుర్తించి జిల్లా వ్యాప్తంగా 333 మందిని బైండోవర్ చేయడంతో పాటు, వారి కదలికలపై నిరంతర నిఘా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించి ఎవరైనా గొడవలకు గానీ, అసాంఘిక కార్యకలాపాలకు గానీ పాల్పడితే కఠినమైన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎన్నికల నిబంధనలు అమలులో ఉన్నందున, ఓటర్లు పోలింగ్ కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు, మంటను ప్రేరేపించే వస్తువులు తీసుకురావడానికి అనుమతి లేదన్నారు. పోలింగ్ కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 163 బిఎన్ఎస్ఎస్ సెక్షన్ అమలులో ఉంటుందని, కావున నలుగురు కంటే ఎక్కువ మంది గుంపులుగా ఉండరాదని స్పష్టం చేశారు. పోలింగ్ కేంద్రాల నుండి 100 మీటర్ల పరిధిలో ఎవరూ ఉండకూడదని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

పోలింగ్ కేంద్రాలలో గానీ, పరిసర ప్రాంతాలలో గానీ ఓటర్లను ప్రలోభ పెట్టే చర్యలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎవరైనా ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు నగదు, మద్యం, వస్తువులు పంపిణీ చేస్తున్నట్లు తెలిసిన వెంటనే డయల్ 100కు సమాచారం అందించాలన్నారు.

ఎన్నికల నియమావళి ప్రకారం పోలీసులు చేపట్టే చట్టబద్ధ చర్యలను అతిక్రమిస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. జిల్లాలో ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రజలు పోలీసు యంత్రాంగానికి సంపూర్ణ సహకారం అందించాలన్నారు.

# బోగారం సర్పంచ్ ఔదార్యం

**కోతుల బెడద నివారణకై కృషి చేస్తున్న సర్పంచ్**

**కునూరు సాయికుమార్ గౌడ్**



**రామన్నపేట అక్షిత ప్రతినిధి:** రామన్నపేట మండల పరిధి బోగారం గ్రామంలో నిత్యం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్య కోతుల బెడద ప్రజల బాధను చూడలేక కునూరు సాయికుమార్ గౌడ్, తన సొంత నిధులతో కోతులను గ్రామంలో నివారణ చేయాలనే సాహో దేశంతో గ్రామంలో కోతులను పట్టించడం జరుగుతుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలు నిత్యం కోతుల బెడదతో భయాందోళన గురవుతున్నారని గ్రామ ప్రజలను ఎంతో మందిని కోతులు గాయపరుస్తున్నాయని అదే ఉద్దేశంతో బోన్లో బంధించి అటవీ ప్రాంతంలో వాటికి జీవనోపాధి కలిగే విధంగా చూస్తూ విడిచి పెట్టడం జరుగుతుందని ఈ సందర్భంగా అన్నారు వీరి వెంట పాల్గొన్నవారు గ్రామ ఉపసర్పంచ్, వార్డ్ మెంబర్స్, గ్రామ పెద్దలు, యువత, తదితరులు పాల్గొన్నారు.

## ఈదమ్మ జాతర దగ్గర పోలీసు బందోబస్తు

**ఎస్ఐ అంజయ్య**



**నాగర్ కర్నూల్ ,అక్షిత బ్యూరో:** కొల్లాపూర్ నియోజక వర్గంలోని కొల్లాపూర్ సమీపంలో ఈదమ్మ జాతర దగ్గర ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. అందులో కల్వకుర్తి ఎస్సై అంజయ్య. మరియు లింగాల పిసి శివశంకర్ గౌడ్, బల్మూర్ పిసి మల్లేష్. ఎల్లూరు నుంచీ వచ్చే వాహనాలకు పార్కింగ్ దగ్గర ఎలాంటి ఇబ్బందులు లేకుండా విధులు నిర్వహించారు.

## ఉన్నత విద్యలో మూల్యాంకనంపై ఎఫ్.డీ.పీ.

**ప్రధాన వక్తలుగా డాక్టర్ సుపర్ణ మజుందార్ కర్, డాక్టర్ శ్వేతా ముఖర్జీ**



GITAM
DEEMED TO BE UNIVERSITY

**పటాన్‌చెరు అక్షిత ప్రతినిధి:** హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో 'ఉన్నత విద్యలో మూల్యాంకనం'పై రెండు రోజుల అధ్యాపక వికాస కార్యక్రమాన్ని (ఎఫ్.డీ.పీ)ని ఈనెల 13-14 తేదీలలో నిర్వహించనున్నట్టు మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించారు.ఈ ఇంటెన్సివ్, ఆచరణాత్మక కార్యశాలలో అన్ని విభాగాలలోని అధ్యాపకులను ఆచరణాత్మక నైపుణ్యాలతో సన్నద్ధం చేయడం ద్వారా ప్రభావవంతమైన, ఫలిత-ఆధారిత అంచనా పద్ధతులను రూపొందించడానికి, అమలు చేయడానికి లక్ష్యంగా పెట్టుకున్నట్టు తెలియజేశారు.కృత్రిమ మేధస్సు (ఏఐ), హైబ్రిడ్ అభ్యాస వాతావరణాల సవాళ్లకు ప్రతిస్పందిస్తూ,ఈ కార్యక్రమం విమర్శనాత్మక ఆలోచన, వాస్తవికత,అర్థవంతమైన విద్యార్థుల అభ్యాసాన్ని ప్రోత్సహించే ప్రామాణికమైన, భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న అంచనా వ్యూహాలపై దృష్టి సారిస్తుందన్నారు. ఎఫ్.డీ.పీ. రూబ్రిక్ అభివృద్ధి, మూల్యాంకన రూపకల్పన, డిజిటల్ సాధనాల వాడకంపై ముఖాముఖి కార్యక్రమాల మేలు కలయికగా ఇది కొనసాగుతుందని తెలిపారు.బెంగళూరులోని క్రైస్ట్ డీమ్డ్ విశ్వవిద్యాయంలోని సోషియాలజీ, సోషల్ వర్క్ విభాగాధిపతి డాక్టర్ సుపర్ణ మజుందార్ కర్, బెంగళూరు ప్రాంగణంలోని గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ ఇన్ ఛార్జ్ డైరెక్టర్ డాక్టర్ శ్వేతా ముఖర్జీ ఈ కార్యక్రమంలో ప్రధాన వక్తలుగా వ్యవహరిస్తారన్నారు.ఈ రెండు రోజులు అధ్యాపక వికాస కార్యక్రమం ముగిసే సమయానికి, ఇందులో పాల్గొన్నవారంతా కోర్సు అభ్యాస ఫలితాలతో అనుసంధానించబడిన నిర్మాణాత్మక, సంగ్రహణాత్మక, ప్రామాణికమైన మూల్యాంకనాలపై ఆచరణాత్మక అంతర్దృష్టులను పొందుతారని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# గాజులరామారం మిట్కాన్ గూడలో స్వల్పంగా భూకంపన

### భూమి కంపించడంతో ఇళ్ల నుంచి వీధుల్లోకి పరుగులు



**అక్షిత న్యూస్ / గాజులరామారం :** మంగళవారం ఉదయం గాజులరామారం ప్రాంతంలో ఒక్కసారిగా స్వల్పంగా భూమి కంపించడంతో ప్రజలు భయాందోనలకు గురయ్యారు. ఉదయం సుమారు 10 గంటల సమయంలో కుత్బుల్లాపూర్ మండలం గాజులరామారం ఆదర్శనగర్, మిట్కాన్ గూడ పరిసర ప్రాంతాల్లో కొన్ని సెకండ్ల పాటు భూమి కంపించిందని స్థానిక ప్రజలు తెలిపారు. అనూహ్యంగా చోటుచేసుకున్న ఈ ఘటనతో ఏం జరుగుతుందో అర్థం కాక ప్రజలు ఇళ్ల నుంచి, అపార్ట్మెంట్ల నుంచి బయటకు వచ్చి వీధుల్లోకి పరుగులు తీశారు. పాఠశాలల్లో ఉన్న చిన్నపిల్లలు భయంతో తరగతి గదుల నుంచి బయటకు వచ్చారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియోలను స్థానికులు సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో అవి వైరల్‌గా మారాయి. ఈ ఘటనలో ఇప్పటివరకు ఎలాంటి ప్రాణనష్టం లేదా ఆస్తి నష్టం జరగలేదని అధికారులు స్పష్టం చేశారు. అయితే భూమి కంపించడానికి గల కారణంపై ఇంకా స్పష్టత రాలేదు. ఇది స్వల్ప భూకంప ప్రభావమా ? పక్కన క్వారీలో మందుపాతరలు పెల్చడంతోనా ? లేక ఇతర కారణాల వల్ల భూమి కంపించిందా ? అనే అంశంపై అధికారులు, భూగర్భ శాస్త్ర నిపుణులు ఆరా తీస్తున్నారు. కాగా, స్వల్ప భూకంపమే కావడంతో పెద్ద ప్రమాదం జరగకపోవడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. పరిస్థితిని అధికారులు నిశితంగా పర్యవేక్షిస్తూ ప్రజలను అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# మున్సిపల్ పోలింగ్‌కు పగడ్బందీగా అన్ని ఏర్పాట్లు

### ఆర్డీవో సూర్యనారాయణ



**కోదాడ అక్షిత ప్రతినిధి:** కోదాడ పట్టణంలోని సీసీఆర్ విద్యా నిలయం పంపిణీ కేంద్రం నుంచి ఎన్నికల అధికారులు మంగళవారం పోలింగ్ సామాగ్రిని ఆయా కేంద్రాలకు తరలించారు. ఈ సందర్భంగా ఆర్డీవో సూర్యనారాయణ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణ కోసం మొత్తం 491 మంది సిబ్బంది పీఓ, ఏపీఓ, ఓపీఓ విధుల్లో పాల్గొంటున్నారని తెలిపారు. బ్యాలెట్ బాక్సులు, ఇతర సామగ్రితో సిబ్బంది తమకు కేటాయించిన బూతులకు చేరుకున్నట్లు పేర్కొన్నారు. పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా సుమారు 200 మంది పోలీసులతో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశామని వివరించారు.నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, పట్టణమంతా పోలీసుల పహారాలో ఉందని స్పష్టం చేశారు.ఓటర్లు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు

# పుర పోరుకు సర్వం సన్నద్ధం

### షాద్‌నగర్లో ఎన్నికల నిర్వహణకు గట్టి బందోబస్తు

### ఓటు హక్కు వినియోగించుకోబోతున్న 53, 403 ఓటర్లు

### 76 పోలింగ్ బూతులు

### షాద్ నగర్ వార్డుల వారీగా 300 మందికి పైగా సిబ్బంది

### ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించిన ఏసీపీ లక్ష్మీనారాయణ




**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి :** షాద్ నగర్ లో మున్సిపాలిటీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎన్నికల అధికారులు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసి సంసిద్ధమయ్యారు.. మంగళవారం జిల్లా ఎన్నికల అథారిటీ అధికారి, మున్సిపల్ కమిషనర్ సునీతా రెడ్డి ఆధ్వర్యంలో విధుల కేటాయింపు జరిగింది. 28 వార్డులకు సంబంధించి 53, 403 ఓటర్లకు గాను 76 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ ఎన్నికల అధికారిని సునీతా రెడ్డి తెలిపారు. 300 మందికి పైగా పీవోలు, ఏపీవోలు, ఇతర సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. మంగళవారం ఆర్డీవో సరిత సమక్షంలో విధుల కేటాయింపులు జరిగాయి. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఎన్నికల సిబ్బంది బాక్సులు తీసుకొని ఎన్నికల విధినిర్వాహణకు సమాయత్తమయ్యారు. మరోవైపు పోలీసులు కూడా 28 వార్డుల్లోనూ భారీ బందోబస్తుకు ఏర్పాటు చేస్తున్నారు. డిసిపి శిరీష ఆధ్వర్యంలో 200 మందికి పైగా పోలీసులు వార్డుల వద్ద బందోబస్తు నిర్వహించనున్నారు. మున్సిపాలిటీలో సమస్యాత్మక వార్డులపై ప్రత్యేక దృష్టి పెట్టారు. మున్సిపాలిటీలో ఆరు వార్డులను సమస్య సమస్యాత్మక వార్డులుగా గుర్తించినట్లు తెలుస్తోంది. ఎన్నికల ప్రక్రియను బందోబస్తును స్థానిక ఎసిపి లక్ష్మీనారాయణ ఉదయం పరిశీలించారు.. ఎన్నికలను సక్రమంగా నిర్వహించేందుకు ఎన్నికల అధికారుల సూచనల మేరకు స్థానిక అధికారులు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నారు.

# మక్తల్‌లో బీజేపీ అభ్యర్థి ఆత్మహత్య

### స్పందించిన స్టేట్ చీఫ్ రాంచందర్ రావు





**మక్తల్, అక్షిత ప్రతినిధి:** మున్సిపల్ ఎన్నికల పోలింగ్ సమీపిస్తున్న వేళ నారాయణపేట జిల్లా మక్తల్ మున్సిపాలిటీ పరిధిలో బీజేపీ (భారతీయ జనతా పార్టీ) అభ్యర్థి ఆత్మహత్యకు పాల్పడిన విషయం తెలిసిందే. 6వ వార్డు పరిధిలోని చందాపూర్ గ్రామానికి చెందిన మహదేవప్ప (48) బీజేపీ తరపున కౌన్సిలర్‌గా పోటీ చేస్తున్నారు.మంగళవారం తెల్లవారుజామున ఆయన ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు.ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.అయితే మహదేవప్ప ఆత్మహత్యపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు స్పందించారు.తమ అభ్యర్థి బలవన్మరణానికి పాల్పడటం తీవ్రంగా కలచివేసిందని కామెంట్ చేశారు.ఇది అత్యంత బాధాకరమైన ఘటన అని, మహదేవప్ప కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు అన్నారు.

# ఇష్టానుసారంగా దోమల నివారణకు రసాయనాలు పిచికారి ..

### ప్రజలు అనారోగ్యం పాలు అయితే బాధ్యత ఎవరిది..

### బీజేపీ నేత గణేష్ ముదిరాజ్..



**మియాపూర్ అక్షిత ప్రతినిధి:** ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రజలను మంచిగా చేసుకోవడం కోసం మేమున్నా మంటూ ముందుకు వస్తున్న కొందరు రాజకీయ నాయకులు దోమల నివారణకు రసాయనాలు పిచికారి చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని మియాపూర్ డివిజన్ బీజేపీ సీనియర్ నాయకుడు గుండె గణేష్ ముదిరాజ్ అన్నారు. ఇన్నాళ్ళు ప్రజల బాగోగులు పట్టించుకొని అవకాశవాదులు ఇప్పుడు మేమేదో ఉద్ధరిస్తామనే భ్రమలో రోజుకో పార్టీ నాయకుడు వచ్చి మక్త మహబూబ్ పేట్ లో దోమల మందు పేరుతో పలు రకాల రసాయనాలు పిచికారి చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని ఆరోపించారు. ప్రజల బాగోగులు చూడాల్సిన మున్సిపల్ అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదనీ ప్రశ్నించారు. బయటి వ్యక్తులు నకిలీ రసాయనాలు పిచికారి చేస్తుంటే నిరోధించాల్సిన అధికారులు ఎందుకు మౌనంగా ఉంటున్నారని ప్రశ్నించారు. బయట వ్యక్తులు పిచికారి చేసే రసాయనాల వల్ల ప్రజలకు ఏవైనా రోగాలు వచ్చి ఇబ్బందులు ఎదుర్కొంటే బాధ్యులు ఎవరని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. రక రకాల రసాయనాలు పిచికారి చేస్తుంటే ప్రజలు రోగాల భారిన పడే అవకాశం ఉందని, అధికారులు స్పందించి విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ అధికారులు చేయాల్సిన పనులు ప్రయివేట్ వ్యక్తులు చేస్తుంటే చూస్తుంటారా, అధికారులకు బాధ్యత లేదా అని, వీటిపై విచారణ జరపాలని ప్రజల తరుపున డిమాండ్ చేస్తున్నట్లు ఆయన తెలిపాడు.

# ఎన్నికల బందోబస్తు విధులలో సిబ్బంది అప్రమత్తంగా, క్రమశిక్షణతో వ్యవహరించాలి

## నరసింహ ఐపిఎస్, ఎస్పి సూర్యాపేట జిల్లా




**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి :** ఫిబ్రవరి 11వ తేదిన జిల్లాలో జరగనున్న మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలో ఎన్నికల్లో విధులు నిర్వర్తించనున్న సిబ్బందికి పట్టణంలోని త్రివేణి పంక్షన్ హాల్ నందు విధులు నిర్వహణపై పోలీసు సిబ్బందికి సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగింది ఎన్నికల సందర్భంగా శాంతిభద్రతలను కాపాడడంలో పోలీస్ సిబ్బంది పాత్ర అత్యంత కీలకమని ఎస్పీ గారు తెలిపినారు. బందోబస్తు విధులలో పాల్గొనే ప్రతి ఒక్కరూ ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా, పూర్తి అంకితభావం, క్రమశిక్షణతో తమ బాధ్యతలను నిర్వహించాలని ఎస్పీ గారు స్పష్టం చేశారు. విధులు పూర్తయ్యే వరకు కేటాయించిన విధులు, ప్రాంతాలు వదలవద్దు అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లను క్రమపద్ధతిలో ఉంచాలి, అనుమతిలేని వ్యక్తులను ఓటరు కానీ వారిని పరిసరాల్లో రానివ్వోద్దు, 100 మీటర్ల పరిధిలో ఆంక్షలు పటిష్టంగా అమలు చేయాలి అన్నారు. ఓటర్లు సెల్ ఫోన్స్, ఎలక్ట్రానిక్ వస్తులు ఏమనా వెంట తెస్తున్నారా అనేదానిపై నిఘా ఉంచాలి అన్నారు. ఎన్నికల సామాగ్రి తరలించడంలో రూట్ మొబైల్ పోలీసు సిబ్బంది విధులు ముఖ్యమైనవి అన్నారు ఎన్నికల సామాగ్రికి పూర్తి భద్రత కల్పిస్తూ పోలింగ్ సామగ్రిని పోలింగ్ బూత్ లకు చేర్చడం, స్ట్రాంగ్ రూమ్ లకు తరలించడంలో అప్రమత్తంగా పని చేయాలని సూచించారు. ఎన్నికల నిర్వహణలో ఎక్కడైనా అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకున్న, ఇబ్బందులు వచ్చినా, ఎవరైనా గొడవలు పడినా, గుంపులుగా చేరినా సంభందిత స్ట్రైకింగ్ ఫోర్స్ సిబ్బందికి, రూట్ మొబైల్ సిబ్బందికి సమాచారం ఇవ్వాలి అన్నారు.



ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది ఎన్నికల కోడ్ (ఎంసీసీ) నియమాలను ఖచ్చితంగా పాటిస్తూ, ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యేవరకు అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. విధుల నిర్వహణలో సిబ్బందికి ఏవైనా ఇబ్బందులు లేదా ఆకస్మిక సమస్యలు ఎదురైతే, వాటిని వెంటనే ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని, వ్యక్తిగతంగా ఎలాంటి నిర్ణయాలు తీసుకోవద్దని ఎస్పీ సూచించారు. ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేందుకు సిబ్బంది సమన్వయంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికల భద్రత అనేది ఒక సమష్టి బాధ్యత అని, దీనిని విజయవంతం చేయడంలో సిబ్బంది పూర్తి సహాయ సహకారాలు అందించాలని ఎస్పీ గారు కోరారు.

ఈ సమావేశం నందు అదనపు ఎస్పీ జనార్దన్ రెడ్డి, సూర్యాపేట డివిజన్ డిఎస్పీ ప్రసన్నకుమార్, అఎ లు వెంకటయ్య, రాజశేఖర్, రామారావు, శివకుమార్, ప్రవీణ్ కుమార్, ఎస్ఐ వెంకట్ రెడ్డి , ఏఎస్ఐ లు, సిబ్బంది ఉన్నారు.

# సామగ్రి పంపిణీ కేంద్రాన్ని పరిశీలించిన సిపి

**వరంగల్, అక్షిత బ్యూరో:** రేపు జరిగే మున్సిపల్ నేపథ్యంలో స్టేషన్ ఘన్పూర్ మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి మండల కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ సామగ్రి పంపిణీ కేంద్రాన్ని మంగళవారం వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ సందర్శించారు.

ఈ సందర్బంగా పోలింగ్ సామగ్రి పంపిణీ జరుగుతున్న తీరుపై పోలీస్ సంబంధిత అధికారులను వివరాలను అడిగితెలుసుకున్నారు. అనంతరం ఇదే కళాశాలలో ఏర్పాటు ఎన్నిక లెక్కింపు కేంద్రాలతో పాటు, బ్యాలేట్ బాక్స్‌లను భద్రపరిచే స్ట్రాంగ్ రూంలను పోలీస్ కమిషనర్ అడిషినల్ కలెక్టర్ పింకేష్ కుమార్, వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్ తో కలసి పరిశీలించారు. ముఖ్యంగా ఓట్ల లెక్కింపు జరిగే కేంద్రంలో చేయాల్సిన ఏర్పాట్లపై పోలీస్ సంబంధిత రెవేన్యూ అధికారులకు పలు సూచనలు చేయగా, లెక్కింపు సజావుగా కోనసాగేందుకు తీసుకోవాల్సిన ముందస్తూ జాగ్రత్త చర్యలపై పోలీస్ కమిషనర్ ఘన్పూర్ ఏసిపి భీం శర్మకు అదేశాలు జారీచేసారు.



అదే విధంగా బ్యాలెట్ బాక్స్‌లను భద్రపర్చే స్ట్రాంగ్ రూంలను సైతం పోలీస్ కమిషనర్ పరిశీలించి ఏర్పాట్లను పర్యవేక్షించారు. రేపు జరిగే ఎన్నికలను సజావుగా, ప్రశాంతవంతమైన వాతవరణం నిర్వహించేందుకుగా అధికారులందరు సన్నద్దం కావాలని, ఎవరైన ఎన్నికల నియమాలను అత్రికమించకుండా జాగ్రత్త పడాలని పోలీస్ కమిషనర్ పోలీస్ అధికారులను అదేశించారు.

పోలీస్ కమిషనర్ వెంట స్థానిక ఏసిపి అనంతయ్య , ఇన్స్‌స్పెక్టర్లు వేణు, శ్రీనివాస్ రెడ్డి, చంద్రమోహన్ తో పాటు ఎస్.ఐలు ఇతర పోలీస్, రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గోన్నారు.

# 12న జరిగే సార్వత్రిక సమ్మెలో అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు

## యూనియన్ జిల్లా కార్యదర్శి పార్వతి ఉపాధ్యక్షులు సైదమ్మ



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** సమస్యలు పరిష్కరించాలని ఈ నెల 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ యూనియన్ సీఐటయు పాల్గొంటుందని యూనియన్ జిల్లా కార్యదర్శి బొందు పార్వతి, ఉపాధ్యక్షులు ఇంద్రపల్లి సైదమ్మ మంగళవారం విలేఖరులకు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అంగన్వాడీ పథకాలను రద్దు చేయాలని, నిర్వీర్యం చేసే ఆలోచన విరమించాలని వారు ఆరోపించారు. అంగన్వాడీలకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. అదేవిధంగా కార్మికులకు ఇబ్బంది కర 4 లేబర్ కోడ్లను రద్దు చేయాలని కోరారు. అన్ని ట్రేడ్ యూనియన్లు పిలుపునిచ్చాయని సమ్మెలో టీచర్లు, హెల్పర్లు పాల్గొనాలని వారు కోరారు. కార్యక్రమంలో ప్రచార కార్యదర్శి రషీద, సభ్యులు ప్రమీల, రజిత, అరుణ, ఉన్నారు.

# కార్ల రాజేష్ లాకప్ డెత్‌పై ప్రత్యేక చట్టం తేవాలి...

## ఎమ్మార్పీఎస్ ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇంచార్జి కందుకూరి సోమన్న



**సూర్యాపేట , అక్షిత ప్రతినిధి :** ఈనెల 16న సూర్యాపేట జిల్లా జాజిరెడ్డిగూడెం మండలనీ అర్వపల్లి కేంద్రంలో జరగబోయే కర్ల రాజేష్ సంతాప సభను జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇంచార్జి కందుకూరి సోమన్న పిలుపునిచ్చారు.మంగళవారం అర్వపల్లి మండల కేంద్రంలో జరిగిన ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు.2025 నవంబర్ 16 న కోదాడలో లాకప్ డెత్ కి గురైన కర్ల రాజేష్ మృతిపై ప్రత్యేక చట్టం తీసుకు రావాలని ఆయన డిమాండ్ చేశారు.ఇందుకోసం ఈనెల 16 న సాయంత్రం 5 గంటలకు జరగబోయే రాజేష్ సంతాప సభకి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ హాజరు కానున్నట్లు చెప్పారు.రాజేష్ లాకప్ డెత్ కు కారకులైన చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డిని వెంటనే సస్పెండ్ చేసి సర్వీస్ నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు.అంతేగాక ఈ ఘటనలో సంబంధం ఉన్న వివిధ ప్రభుత్వ శాఖల అధికారుల మీద చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో పూలే, అంబేద్కర్ ఆశయ పోరాట సమితి వ్యవస్థాపకులు ఈదురు వీరపాపయ్య,విహెచ్పిఎస్ జాతీయ ఉపాధ్యక్షులు గడ్డం ఖాసీం,జిల్లా కార్యదర్శి పాల్వాయి పరశు రామ్,కొండగడుపుల శ్రీను, మండల అధ్యక్షులు కుంకుడుపాల రవి,కార్యదర్శి మచ్చ నర్సయ్య, నాయకులు ఊటుకూరి రవీందర్,సంపతి విష్ణు,చెరుకు శైలేందర్,గుండె ఈశ్వర్, సూరారపు సైదులు,కొమ్ము వెంకన్న,కొమ్ము శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## డ్రైవర్లకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు




**వరంగల్, అక్షిత బ్యూరో:** సోమవారం పర్వతగిరి ప్రాంతంలో జరిగిన పాఠశాల బస్సు ప్రమాదం నేపథ్యంలో సీపీ ఆదేశాల మేరకు హన్మకొండ ట్రాఫిక్ పోలీసులు అప్రమత్తమయ్యారు. ఇందులో భాగంగా ట్రాఫిక్ ఇన్స్ స్పెక్టర్ ఆధ్వర్యంలో మంగళవారం స్కూల్ బస్ డ్రైవర్ల కు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. స్కూల్ బస్సు డ్రైవర్లు మద్యం సేవించి వాహనము నడిపితే కఠినం వ్యవహరిస్తామని ఇన్స్ స్పెక్టర్ పేర్కొన్నారు.

## చౌడంపల్లిలో పట్టపగలే భారీ చోరీ



**నార్కట్ పల్లి,అక్షిత న్యూస్:** నార్కట్ పల్లి మండలం చౌడంపల్లి గ్రామంలో తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ జరిగిన సంఘటన స్థానికంగా కలకలం రేపింది. గ్రామానికి చెందిన బొల్లు వెంకటరెడ్డి తన కుమారుడి వివాహ ఖర్చులకోసం తీసుకువచ్చిన నగదును ఇంట్లోని బీరువాలో భద్రపరిచారు. సోమవారం ఉదయం సుమారు 8 గంటల కు ఇంటికి తాళం వేసి కుటుంబ సభ్యులతో బయటకు వెళ్లారు. మధ్యాహ్నం రెండు గంటల ప్రాంతంలో తిరిగివచ్చి చూడగా ఇంటి ప్రధాన తలుపు తాళాన్ని గుర్తు తెలియని దొంగలు ఇనుప రాడ్డు సహాయంతో విరగొట్టినట్లు గుర్తించారు బీరువాలో ఉంచిన రూ. 4,50,000 నగదు, అలాగే సుమారు సుమారు రెండు తులాల 2 తులాలనర బంగారు నల్లపూసల గొలుసు చోరీకి గురైనట్లు బాధితుడు గుర్తించాడు. ఈ ఘటనపై బాధితుడు నార్కట్ పల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా స్థానిక ఎస్ఐ పందిరి విష్ణు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు అనంతరం సీఐ కైకూరి నాగరాజు తో కలిసి సంఘటన స్థలాన్ని పరిశీలించి క్లూస్ టీమ్‌ను పిలిపించి ఆధారాలు సేకరించారు. దొంగలను గుర్తించి పట్టుకునేందుకు పోలీసులు పట్టే గాలింపు చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

## సూపరింటెండెంట్‌గా డాక్టర్ శ్వేత ప్రియాంక బాధ్యతలు స్వీకరణ



**రామన్నపేట అక్షిత ప్రతినిధి:** రామన్నపేట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా సివిల్ సర్జన్, ఎంబీబీఎస్, ఎంఎస్, ప్రసూతి వైద్య నిపుణురాలు, ఉస్మానియా గోల్డ్ మెడలిస్ట్ డాక్టర్ శ్వేత ప్రియాంక మంగళవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఆసుపత్రిలో వైద్యులు, వైద్య సిబ్బంది రోగులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. అందుబాటులో ఉన్న వైద్యులతో అన్ని రకాల చికిత్సలు సమర్థంగా అందించేందుకు కృషి చేస్తానన్నారు. గర్భిణీ స్త్రీలకు ప్రత్యేక శ్రద్ధతో వైద్య పరీక్షలు నిర్వహించి ప్రసూతి సేవలను మరింత మెరుగుపరుస్తామని తెలిపారు. పదవి స్వీకరణ అనంతరం వైద్యులు, వైద్య సిబ్బంది డాక్టర్ శ్వేత ప్రియాంకకు శుభాకాంక్షలు తెలుపుతూ శాలువాలతో ఘనంగా సన్మానించారు.

# పసునూరులో విద్యుత్ విప్లవం

**25 కే.వి నూతన ట్రాన్స్ఫార్మర్ ప్రారంభం**

**గ్రామానికి ఓవర్ లోడ్‌కు శాశ్వత పరిష్కారం ప్రజాపాలనకు ముందడుగు**

**ప్రతి ఇంటికి నాణ్యమైన విద్యుత్తు లక్ష్యంగా ఇందిరమ్మ రాజ్యం**

**మాటల్లో కాదు పనుల్లో అభివృద్ధి ఎమ్మెల్యే మందుల సామేలు ఆదేశాల ఫలితం**

**గ్రామాభివృద్ధికి విద్యుత్తే ప్రాణం**

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తొడుసు లింగయ్య**



**నాగారం అక్షిత న్యూస్ :** మండల పరిధిలోని పసునూరు గ్రామంలో ప్రతి ఇంటికి నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా అందించాలని ప్రజాపాలన లక్ష్యంతో మరో కీలక ముందు అడుగున పడింది. గ్రామంలో ఉన్న పాత ట్రాన్స్ఫార్మర్లపై పెరిగిన ఓవర్ లోడ్ సమస్యను శాశ్వతంగా పరిష్కరించే దిశగా 25 కే.వి సింగిల్ ఫేస్ నూతన ట్రాన్స్ఫార్మర్ ను ప్రారంభించడం గ్రామ అభివృద్ధి ప్రయాణంలో మైలురాయిగా నిలిచింది. విద్యుత్తు అంతరాయాలు లేకుండా గృహ వినియోగదారులు, చిన్న వ్యాపారులు ప్రశాంతంగా జీవించాలన్నదే ముఖ్య ఉద్దేశం. ప్రజా పాలన, ప్రజా ప్రభుత్వం నడుస్తున్న ఇందిరమ్మ రాజ్యంలో తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు ఆదేశాలను మేరకు, ఈ కార్యక్రమం అమలులోకి వచ్చిందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తొడుసు లింగయ్య తెలిపారు. గ్రామాల అభివృద్ధి మాటల్లో కాకుండా పనుల్లో కావాలన్నదే ఎమ్మెల్యే ఆశయమని, అదే దిశగా పసునూరులో విద్యుత్ మౌలిక వసతుల బలోపేతానికి ఈ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు జరిగిందని తెలిపారు. గ్రామ అభివృద్ధి అనేది ఒక్క రోడ్లు, భవనాల వరకే పరిమితం కాదు, నాణ్యమైన విద్యుత్తు ఉంటేనే విద్య, వ్యవసాయం, ఉపాధి అన్ని రంగాలు ముందుకు సాగుతాయని అన్నారు. గతంలో ఓవర్ లోడ్ కారణంగా తరచూ ట్రిప్పులు, ఓల్టేజ్ సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడ్డారని తెలిపారు. ఈ సమస్యలను గమనించిన ప్రజా ప్రభుత్వం వెంటనే స్పందించి నూతన ట్రాన్స్ఫార్మర్ ను మంజూరు చేసిందని అన్నారు. ఇది ప్రజలపై ఈ ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతకు నిదర్శనం అని కాంగ్రెస్ పార్టీ అంటే మాటల పార్టీ కాదు, పనుల పార్టీ, ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి గ్రామం వెలుగుల గ్రామంగా మారాలి అన్నదే మా ప్రభుత్వ కర్తవ్యం అని తెలిపారు. గ్రామ సర్పంచ్ కమటం సునీత శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామ ప్రజల తరపున ఎమ్మెల్యే మందుల సామేలు కు మండల పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఇది మా గ్రామానికి ఎంతో అవసరమైన పని అని విద్యుత్ సమస్య తగ్గితేనే గ్రామాభివృద్ధి వేగంగా జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యుత్ శాఖ అధికారి కె. మహేంద్ర కుమార్, లైన్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, లైన్ మెన్ ధీగోజు విజయ్ కుమార్, మాజీ ఎంపీటీసీ ఏగూరి మంజుల, వార్డు మెంబర్లు చిట్టమల్ల శిరీష వీరేష్, చింతల శ్రీనివాస్, కమటం శోభ, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిత్తలూరు వెంకటయ్య, పొదిల వెంకన్న, పత్తేపురం రాకేష్, మల్లెపాక శ్రీనివాస్, మామిడి నాగయ్య, బోయిన లింగయ్య గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో స్వేచ్ఛాయుత ఎన్నికల నిర్వహణ లక్ష్యంగా

# పోలీసు సిబ్బంది పనిచేయాలి

**ఎన్నికల నియమావళి ఉల్లంఘన జరగకుండా పకడ్బంది ప్రణాళికతో పోలీసు విధులు**

**మున్సిపల్ ఎన్నికలకు 11 వందల మంది పోలీసులతో పటిష్టమైన బందోబస్త్**

**ఎన్నికల విధులు విధివిధానాలపై పోలీస్ సిబ్బందికి అవగాహన కార్యక్రమంలో పోలీస్ కమిషనర్**



**ఖమ్మం /అక్షిత బ్యూరో :** ఖమ్మం జిల్లాలో స్వేచ్ఛాయుత వాతావరణంతో కూడిన నిష్పక్షపాత ఎన్నికలు జరిగేలా సమన్వయంతో పనిచేయాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల బందోబస్తు విధులు నిర్వహించేందుకు సిద్ధమవుతున్న పోలీస్ సిబ్బంది యె?క్క ఎన్నికల విధులు విధివిధానాలు ఎన్నికల ప్రవర్తన నియమావళి శాంతిభద్రతల పరిరక్షణ అంశాలపై ఎదులాపురం మున్సిపాలిటీ సంబంధించి ఖమ్మం రూరల్ పోలీసుల ఆధ్వర్యంలో రూరల్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం నియంత్రణలో క్రమశిక్షణకు లోబడి పనిచేయాలన్నారు. ఎన్నికల నియమావళిపై సమగ్ర అవగాహన ఏర్పర్చుకుని ఎటువంటి పొరపాట్లు జరుగకుండా చూసుకోవాలని స్పష్టం చేశారు. ఎన్నికల ప్రక్రియ ముగిసేంత వరకు ప్రవర్తన నియమావళి అమల్లో ఉంటుందని చెప్పారు. అత్యవసర సమయాల్లో వెంటనే స్పందించాలన్నారు.

శాంతి భద్రతల విషయంలో కఠినంగా ఉండాలని, అప్పగించిన భాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించాలని పోలింగ్ కేంద్రాలను వదిలి వెళ్లవద్దని సూచించారు. ఎన్నికల్లో డబ్బు మద్యం ప్రభావాన్ని నిలువరించేందుకు ఎన్నికల సంఘం కఠిన చర్యలు తీసుకుంటోందని గ్రహించాలన్నారు.

స్టాటిక్ సర్వేలెన్స్ టీమ్స్ ఫ్లైయింగ్ స్క్వాడ్స్ టీమ్స్ చెక్ పోస్టులు రూట్ మొబైల్ పార్టీలు ఎన్నికల ముందు పోలింగ్ రోజు ఓట్ల లెక్కింపు సందర్భంగా నిర్వహించే విధులలో పూర్తి అవగాహన వుండాలన్నారు.

అదేవిధంగా పోలింగ్ అనంతరం ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఐదు మున్సిపాలిటీలలో 11 వందల మంది పోలీస్ సిబ్బంది పాల్గొంటున్నారని అన్నారు. ఎక్కడ కూడ ఘర్షణ వాతావరణం లేకుండా పోలీస్ పెట్రోలింగ్ ముమ్మరంగా చేయాలని ఆదేశించారు.

అడిషనల్ డీసీపీలు -04, ఏసీపీలు -08, సిఐలు - 25, ఎస్సైలు - 80, పోలీస్ సిబ్బంది -975. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (ఏఆర్) కుమారస్వామి ఏసీపీ తిరుపతి రెడ్డి నర్సయ్య రూరల్ డివిజన్ సిఐలు ఎస్సైలు పాల్గొన్నారు.

# భవిష్యత్తు ఓ ఖాళీ




### మహీంద్రా యూనివర్శిటీలో టెడ్ఎక్స్ 'అన్‌రిటెన్ ఫ్యూచర్స్' థీమ్‌తో..

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :** భవిష్యత్తు అనేది ముందే రాసిపెట్టిన పుస్తకం కాదని, అది మనం రాసుకోగలిగే ఒక ఖాళీ పేజీ అని చాటిచెబుతూ మహీంద్రా యూనివర్సిటీలో టెడ్ఎక్స్ 2026 నిర్వహించారు. 'అన్‌రిటెన్ ఫ్యూచర్స్: ఇమాజినింగ్ టుమారో, టుగెదర్' ఇతివృత్తంతో ఈ వేడుక సాగింది. యువత కేవలం వీక్షకులుగా మిగిలిపోకుండా, అర్థవంతమైన మార్పు కోసం తమ మేధోశక్తితో రేపటి ప్రపంచాన్ని నిర్మించే భాగస్వాములు కావాలన్నదే దీని లక్ష్యం. ఈ సందర్భంగా మహీంద్రా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ యాజులు మేడూరి మాట్లాడుతూ ఈ ఏడాది ఇతివృత్తం మా నమ్మకాన్ని ప్రతిబింబిస్తుందన్నారు. విద్య అంటే కేవలం ప్రపంచాన్ని ఉన్నది ఉన్నట్లుగా అర్థం చేసుకోవడం మాత్రమే కాదని, భవిష్యత్తులో ఏమి జరగబోతుందో నిర్వచించేలా మా విద్యార్థులను సన్నద్ధం చేయడమే మా లక్ష్యమన్నారు. మహీంద్రా యూనివర్సిటీలో యువ ఆలోచనాపరులు ధైర్యంగా ఊహించేలా, ఒక ఉద్దేశ్యంతో పని చేసేలా, కలుపుగోలుతనం, కరుణ, ప్రభావవంతమైన భవిష్యత్తును నిర్మించేలా ప్రోత్సహిస్తున్నామని తెలిపారు.

పరివర్తనకు కేవలం అంచెలంచెలుగా సాగే పురోగతి కంటే అంతకుమించిన కృషి అవసరమని వక్తలు వివరించారు. ఆలోచనలు విజయాన్ని నిర్వచించే విధానాన్ని ప్రాథమికంగా పునర్నిర్మించేలా ప్రోత్సహించాయని తెలిపారు. పోటీ, ఫలితాల ప్రాతిపదికన కాకుండా.. సేవాభావం, కరుణ, దీర్ఘకాలిక ప్రభావం వైపు దృష్టి సారించాలని సూచించారు. ?అన్ని సెషన్లలోనూ ఒక కీలకమైన అంశం పదే పదే వినిపించింది. బాహ్యంగా చేసే ఆవిష్కరణలు మన అంతర్గత ఆలోచనలతో సమన్వయం కలిగి ఉండాలి. అంతర్గత మార్పు కూడా చాలా అవసరమని, వ్యక్తిగత ఆలోచనా విధానాన్ని పునర్నిర్మించుకోవాలని వక్తలు చెప్పారు. నిరంతర మార్పులను తట్టుకుని నిలబడటానికి అవసరమైన మానసిక స్థైర్యాన్ని పెంపొందించుకోవడంతో పాటు, ఎమోషనల్ రెసిలెన్స్ (భావోద్వేగ స్థితిస్థాపకత), ధైర్యం, లక్ష్యాలను ఏకీకృతం చేసే సమగ్ర వృద్ధి అవసరమని ఈ చర్చలు తెలిపాయి. ఈ కార్యక్రమంలో పూర్ణత వ్యవస్థాపకులు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అబూ వర్గీస్, గ్యాప్‌స్కిల్స్ లెర్నింగ్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ వ్యవస్థాపకులు డాక్టర్ భూలక్ష్మి, ఐఐఎస్సీ ప్రొఫెసర్, సెంటర్ ఫర్ సస్టైనబుల్ టెక్నాలజీస్ చైర్ డాక్టర్ జీ మాధవి లత, ఎర్త్ బ్రిగేడ్ ఫౌండేషన్ (ఎన్జీఓ) డైరెక్టర్, కో-ఫౌండర్ డాక్టర్ సరిత సుబ్రమణ్యం, సైబర్ సెక్యూరిటీ లీడర్ స్క్వాడ్రన్ లీడర్ నీరజ్ శర్మ (రిటైర్డ్), ఎడ్యువిజన్ టీఎల్ఎస్ సీఎస్ ఎడ్యుకేటర్ శ్రీనివాస్, మెటా క్లయింట్ పార్టనర్ షరణ్‌బీర్ కౌర్, హ్యూమన్ పొటెన్షియల్ టెక్నాలజిస్ట్ వివేక్ సుందరం పాల్గొన్నారు.

### గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రభుత్వ భూములు సర్వే చేయించాలని

## తహాశీల్దార్‌కు వినతి పత్రం

### సర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ



**అక్షిత న్యూస్ మునగాల:** నేడు మునగాల మండల పరిధిలోని నర్సింహాపురం గ్రామ పంచాయతీ పరిధిలోని. వివిధ రకాల ప్రభుత్వ భూములు. సర్వే చేయించి హద్దు రాళ్లను ఏర్పాటు చేయాలని. మండల తహాశీల్దార్ కార్యాలయంలో. తహాశీల్దార్. సరిత కు. గ్రామ సర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ వినతి పత్రం అందజేశారు ..గ్రామ కంఠం. అసైన్డ్. మరియు. ఇందిర మ్మ. ఇళ్ల స్థలాలకు ఇచ్చిన భూమిని. సర్వే చేయించి. హద్దు రాళ్లను ఏర్పాటు చేయాలని. ఎవరికి కేటాయించని. మిగిలిన ఇళ్ల స్థలాలను గుర్తించాలని. అలాగే. కబరస్థాన్. స్థలాన్ని. సర్వే చేయించి. హద్దు రాళ్లను ఏర్పాటు చేయాలని. భవిష్యత్తులో గ్రామానికి. ప్రభుత్వం. నిర్మించే. వివిధ రకాల.భవనాలకు. అవసరమైన. స్థలాలను. కాపాడే విధంగా చర్యలు తీసుకోవాలని. వినతి పత్రం సమర్పించి నట్లు సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా. తహాశీల్దార్ సానుకూలంగా స్పందించి త్వరలో. సర్వే చేయిస్తామని. హామీ ఇచ్చినట్లు సత్యనారాయణ తెలిపారు

## గ్రామానికి నాణ్యమైన విద్యుత్ అందిస్తాం

### విద్యుత్తు రూరల్ ఏఈ కనకయ్య



**చేర్యాల అక్షిత ప్రతినిధి:** చేర్యాల మండలం ఆకునూరు గ్రామంలో అక్కడక్కడ లో వోల్టేజీ సమస్య ఉన్నందున, మంగళవారం ప్రజా బాట కార్యక్రమంలో భాగంగా చేర్యాల విద్యుత్ రూరల్ ఏఈ కనకయ్య మరియు గ్రామ సర్పంచ్ కొమ్ము రవి తో కలిసి పలు విద్యుత్తు నియంత్రికాలు స్తంభాలను పరిశీలించారు. ఏఈ వెంటనే స్పందించి లోల్టేజ్ లో భాగంగా బీసీ కాలనీ మరియు కర్చీరు వద్ద 25 కె.వి రెండు నియంత్రికలు ఏర్పాటు చేసి, ఏఈ, గ్రామ సర్పంచ్ తో కలిసి ప్రారంభించి లో వోల్టేజ్ సమస్యను పరిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో విద్యుత్ కు అంతరాయం లేకుండా ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని, ప్రతి మంగళ, గురు, శనివారాల్లో తమ సిబ్బంది క్షేత్రస్థాయిలో పర్యటించి విద్యుత్ సమస్యలను తెలుసుకుంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో లైన్ ఇన్స్పెక్టర్ కర్నాల సంపత్, ఉప సర్పంచ్ కడారి పల్లవి భాస్కర్, వార్డు సభ్యులు నూనె శేఖర్, ఎండి హైమద్, జూపల్లి కార్తీక్ రెడ్డి, అందె లక్ష్మి, సూర అనిత, తాడికొండ శేఖర్ యాదవ్, భూమని భాస్కర్, సుంచు హేమ, గణపురం బాల నర్సమ్మ, మంతపురి భాగ్యలక్ష్మి, గ్రామస్తులు, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

### మాణిక్యమ్మగూడలో గ్రామ సభ నిర్వహణ ?

## సమస్యల పరిష్కారానికి సర్పంచ్ హామీ

**మహేశ్వరం, అక్షిత ప్రతినిధి:** రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని మాణిక్యమ్మగూడ గ్రామంలో ఫిబ్రవరి 10, 2026న ఉదయం 10.00 గంటలకు గ్రామ పంచాయతీ ఆవరణలో గ్రామ సర్పంచ్ జెన్నపల్లి పద్మకృష్ణ అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించబడింది. ఈ సందర్భంగా గ్రామ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్న సర్పంచ్, వాటిని త్వరలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గ్రామంలో ప్రభుత్వ భూముల ఆక్రమణలు, తాగునీటి సరఫరా, విద్యుత్ సమస్యలు, గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై ప్రజలకు వివరాలు తెలియజేశారు. గ్రామ అభివృద్ధికి ప్రజల సహకారం అవసరమని సర్పంచ్ సూచించారు. ఈ గ్రామ సభలో సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ కార్యదర్శి, పీఏసీఎస్ వైస్ చైర్మన్. మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, నాయకులు, మహిళలు, యువజన సంఘాల ప్రతినిధులు, గ్రామ ప్రజలు పాల్గొని గ్రామ సభను విజయవంతం చేశారు.



## మహాత్మాగాంధీ జాతీయ అవార్డుల కార్యక్రమంలో సేవా పురస్కారం అందుకున్న వై.వి.రమణ ..



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..** రవీంద్ర భారతిలో తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన మహాత్మాగాంధీ జాతీయ అవార్డు కార్యక్రమంలో పాల్గొన్న పటాన్ చెరు పద్మ శాలి సంఘం జాయింట్ సెక్రటరీ , ప్రజా నాయకులు వై. వి. రమణ కు వారు చేస్తున్న సేవా కార్యక్రమాలకు గాను గుర్తించి వికలాంగుల రాష్ట్ర కమిటీ సభ్యులు వికలాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు పి.నాగులు అద్వర్యంలో సినీ గాయకుడు నల్గొండ గద్దర్ నరసన్న చేతుల మీదుగా అవార్డు, ప్రశంసా పత్రం ను అందజేయ డం జరిగింది. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు సినీ నటులు పసునూరి శ్రీనివాస్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వై.వి రమణ కమిటీ వారికి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు.

## "మెపా"చేర్యాల మండల అధ్యక్షుడిగా చింతల పరుశురాములు



**చేర్యాల అక్షిత ప్రతినిధి:** మెపా ( ముదిరాజ్ ఎంప్లాయిస్ ప్రొఫెషనల్ అసోసియేషన్ తెలంగాణ) సిద్ధిపేట జిల్లా చేర్యాల మండలం అధ్యక్షుడిగా చింతల పరశురాములు ముదిరాజ్ ను నియమిస్తూ "మెపా" వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ మంగళవారం నాడు నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా చింతల పరశురాములు మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన జిల్లా అధ్యక్షులు పిట్ల ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి నాయిని కృష్ణ లకు మరియు రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ కు కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం పరుశురాములు మాట్లాడుతూ మండలంలో ముదిరాజ్ ల ఐక్యత కొరకు కృషి చేస్తూ,ఈ ప్రభుత్వం పై రిజర్వేషన్ కోసం ఒత్తిడి చేస్తామని అన్నారు.

## దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

**సిఐటియు జిల్లా అధ్యక్షులు బి. ఆంజనేయులు**



**కల్వకుర్తి అక్షిత ప్రతినిధి:** 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె లో గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన నున్నట్లు తెలియజేస్తూ కల్వకుర్తి ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది కంప్యూటర్ ఆపరేటర్ శరత్ కు సమ్మె నోటీస్ తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ కల్వకుర్తి మండల కమిటీ ఆధ్వర్యంలో అందజేశారు. ఇప్పటికైనా కేంద్ర బీజేపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను మానుకోవాలని, కార్మిక చట్టాలు రద్దుచేసి వాటి స్థానంలో తెచ్చిన నాలుగు లేబర్ కాదు లను ఉపసంహరించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో తెలంగాణ గ్రామ పంచాయతి ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ కల్వకుర్తి మండల అధ్యక్ష కార్యదర్శులు మహేష్ శంకర్ నాయకులు శివ ఎస్ఎఫ్ఐ కల్వకుర్తి డివిజన్ అధ్యక్షులు రామార్జున్ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బక్కయ్య పాల్గొన్నారు.

# భారత వ్యవసాయ రంగాన్ని అమెరికాకు తాకట్టు పెడుతున్న బీజేపీ సర్కార్

**మోడీ-ట్రాంపు చీకటి వాణిజ్య ఒప్పందం అనైతికం**

**రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి**

**సిపిఎం ఆధ్వర్యంలో నిరసనగా మోడీ దిష్టి బొమ్మ దగ్ధం**



**రామన్నపేట అక్షిత ప్రతినిధి:** అమెరికతో చీకటి వాణిజ్య ఒప్పందం కుదుర్చుకొని భారత వ్యవసాయరంగాన్ని మోడీ ప్రభుత్వం ట్రాంపుకు తాకట్టు పెడుతుందని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య అన్నారు.సిపిఎం మండల కమిటి ఆధ్వర్యంలో అమెరికతో భారత్ వాణిజ్య ఒప్పందాన్ని నిరసిస్తూ స్థానిక సుభాష్ సెంటర్ లో మోడీ దిష్టి బొమ్మ దగ్ధం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మధ్యంతర ట్రేడ్ డీల్ మూలంగా ఉత్పత్తులపై డ్యూటీ తగ్గింపు, సొయాబీన్, మొక్కజొన్న రైతులకు గడ్డు కాలమే అన్నారు.500 బిలియన్ డాలర్ల వ్యాపారం పేరిట దేశ సార్వాభౌమాత్వాన్ని అమెరికాకు తాకట్టు పెట్టె ప్రయత్నం జరుగుతుందని తక్కువ ధరలకు చమురు ఇస్తున్నా కొనుగోళ్ళను ఆపివేయడం దుర్మార్గం అని అన్నారు. దేశంలోకి వచ్చే వస్తువులపై సుంకాలను తగ్గించి భారత కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికుల జీవితాన్ని ప్రశ్నర్ధకం చేస్తుందన్నారు. ఢిల్లీ రైతు పోరాటంలో మోడీ చేసిన హామిలను తుంగలో తొక్కి దేశ ప్రజలను మోసం చేస్తున్నారని. ఎరువుల మీద సబ్సిడీలు తగ్గించి ధరలు పెంచుతున్నారని దేశ ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. స్వదేశి జపం చేసే కేంద్ర బీజేపీ ప్రభుత్వం విదేశాలకు మోకరిళుృతుందని తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం,జిల్లా కమిటి సభ్యుడు బల్గురి అంజయ్య, మండల కార్యదర్శి వర్గ సభ్యడలు బోయిని ఆనంద్,కందుల హనుమతు,మండల నాయకులు గన్నేబోయిన విజయభాస్కర్, నీల అయిలయ్య, ఆవనగంటి నగేష్,గంటెపాక శివ కుమార్, మునికుంట్ల లెనిన్, శానగొండ రాము,బడుగు రమేష్,అంబటి సురేందర్ రెడ్డి,నకిరేకంటి సురేష్,గాదె కృష్ణ,తుర్కపల్లి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## సాంబశివుడు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

**తెలంగాణ అమరవీరుల చరిత్రను ప్రభుత్వం నిక్షిప్తం చేయాలి**

**నివాళులు అర్పించిన జాజుల శ్రీనివాస్ గౌడ్**



**వలిగొండ/ అక్షిత న్యూస్:** తెలంగాణ ప్రాంత భూమి విముక్తి కోసం తమ విలువైన జీవితాలను దార పోసి పోరాడిన అమరవీరుల జీవిత చరిత్రలను రాష్ట్ర ప్రభుత్వం భవిష్యత్ తరాలకు అందించడానికి నిక్షిప్తం చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు.వలిగొండ మండలం దాసిరెడ్డిగూడెంలో తెలంగాణ ఉద్యమ పోరాటయోధులు కోనపురి సాంబశివుడు, రాములు ల తల్లి లక్ష్మమ్మ ఆకస్మికంగా మరణించిన విషయం తెలిసిన విషయమే మంగళవారం రోజున దాసిరెడ్డిగూడెంలో లక్ష్మమ్మ చిత్రపటానికి బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ సహచర బీసీ ఉద్యమ నేతలతో కలిసి లక్ష్మమ్మకు నివాళులు అర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ గడ్డ ఉద్యమాలకు ఊట చెరువు లాంటిదని, తెలంగాణలో అణచబడిన ప్రజల హక్కుల కోసం తమ విలువైన ప్రాణాలను సమాజం కోసం అర్పించిన తెలంగాణ అమరవీరులను వారి ఆశయాలను భవిష్యత్ తరాలు గుర్తుంచుకోవాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.తెలంగాణలో భూస్వామ్య వ్యవస్థ పై తిరుగుబాటు చేసి సమ సమాజం రావాలని పోరాడి అసువులు బాసిన వీరులు ప్రతి పల్లె నుండి ఉద్భవించారని పోరాటాల గడ్డ తెలంగాణకు అడ్డా అని నిరూపించారని వారి నిరూపమాన త్యాగాల ఫలితమే నీటి తెలంగాణ స్వరాష్టమని ఆయన అన్నారు.తెలంగాణలో వేలాదిమంది వీరుల కు జన్మనిచ్చి సమాజం కోసం అంకితం చేసిన తల్లులు ప్రతి ఊరిలో ఉన్నారని అందులో దాసిరెడ్డిగూడెంలో రాజీలేని పోరాటం చేసిన సాంబశివుడు రాములను కన్నా తల్లి లక్ష్మమ్మని ఆయన కొనియాడారు.సమాజం కోసం తన ఇద్దరు బిడ్డలను అంకితం చేసిన లక్ష్మమ్మ చిరస్మనీరాలయులని ఆయన తెలిపారు బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ వర్గాల బిడ్డల చరిత్రను భవిష్యత్ తరాలకు అందించడానికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని జాజుల శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కోనపురి కవిత, బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు సాయిని యాదగిరి, వలిగొండ పట్టణ అధ్యక్షుడు నానంచర్ల రమేష్, నారి మల్లేష,జాజుల భాస్కర్, నరసింహ, జ్యోతి,శంకర్. బాలకృష్ణ తదితరులు ఉన్నారు.

## 16 నుండి పెన్షనర్ల రిలే నిరాహార దీక్షలు

**జాతీయ సార్వత్రిక సమ్మెకు మద్దతు**

**ఎస్జిపిఏటి జిల్లా అధ్యక్షులు పరిశ పుల్లయ్య**




**ఖమ్మం/అక్షిత బ్యూరో :** 2024 మార్చి నుండి ఉద్యోగ విరమణ చేసిన పెన్షనర్ల బకాయిలు సత్వరం చెల్లించాలనే డిమాండ్ తో రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం (ఎస్జిపిఏటి) ఖమ్మం జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఈనెల 16 నుండి రిలే నిరాహారదీక్షలు చేస్తున్నట్లు జిల్లా శాఖ అధ్యక్షులు పరిశపుల్లయ్య తెలిపారు.మంగళవారం నాడు కృషిభవన్ లో జరిగిన ఎస్జిపిఏటి జిల్లా ఆఫీస్ బేరర్స్ మరియు ముఖ్యకార్యకర్తల సమావేశానికి జిల్లా అధ్యక్షులు పరిశ పుల్లయ్య అధ్యక్షత వహించి మాట్లాడారు.

ఈనెల 12 జాతీయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరుగుతున్న జాతీయ సార్వత్రిక సమ్మెకు సంఘం మద్దతు ఇస్తున్నామని జిల్లా అధ్యక్షులు తెలిపారు.పెన్షను బకాయిలు తీసుకోకుండా నే పలువురు పెన్షనర్లు తనువు చాలించారని అయినా పెన్షనర్ల సమస్యల పట్ల ప్రభుత్వ వైఖరిలో మార్పు రాకపోవటం శోచనీయమని గత్యంతరం లేని పరిస్థితుల్లో పెన్షనర్లు ఉద్యమ బాట పడుతున్నారని జిల్లా అధ్యక్షులు పరిశపుల్లయ్య తెలిపారు.రెండు సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లు హెల్త్ కార్డులకోసం ఎదురు చూస్తున్నారని లక్షలాది మంది ఉద్యోగ పెన్షనర్లు ఎదురు చూస్తున్న పిఆర్సి గడువు తీరినా ప్రభుత్వం స్పందించటం లేదని డిఏ బకాయిల చెల్లింపులు సంవత్సరాల తరబడి సాగతీయడంవల్ల పెన్షనర్ల వేదన చెప్పనలవికాదని ఇప్పటికైనా పెన్షనర్ల డిఏ బకాయిలు నగదు పూర్వకంగా ఒకేవిడతలో చెల్లించాలని ఎస్జిపిఏటి కోరుతున్నదని జిల్లా అధ్యక్షులు పరిశపుల్లయ్య తెలిపారు.సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు పెదమళ్ళ సత్యనారాయణ కొలికొండ శరత్ బాబు శ్యాంసుందర్ మహిళా కార్యదర్శులు బోజెడ్ల కృష్ణకుమారి తాడిఅంజలి బెల్లం రాధాకృష్ణ మూర్తి ప్రసాదరావు కనపర్తి నాగప్రసాద్ వీరభద్రరావు చీదిరాల వెంకటేశ్వర్లు వై రామకృష్ణ వెంకట్రామ నర్సయ్య రామారావు ఏవి సాగర్ యం ఉషారాణి హమీద్ జయరాం తదితరులు పాల్గొన్నారు.